సుఫల
www.aksharamtelugudaily.com
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
శుక్రవారం 21, జూన్ 2024 పేజీలు : 4



## పెండింగ్‌లో ఉన్న పాఠశాల అభివృద్ధి పనులు
# త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- జూన్ నెలాఖరు నాటికి పాఠశాల ఏకరూప దుస్తుల కుట్టు పనులు పూర్తి చేయాలి
- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే చేపట్టిన పనుల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి, అక్షరం న్యూస్:** పెండింగ్ లో ఉన్న పాఠశాల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి, పాఠశాల ఏకరూప దుస్తుల కుట్టు పనుల, తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సమీక్షించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, వాటి పురోగతి అంశాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. జిల్లాలో ఉన్న 535 ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసి 453 పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేసామని అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు పూర్తి చేసిన 453 పాఠశాలలను ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి చేసిన పనుల నాణ్యతను తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని కలెక్టర్ సూచించారు. త్వరగా పనులు పూర్తి కావాలని, ఎక్కడైనా చివరి పనులు పెండింగ్ లో ఉన్నాయా అని పరిశీలించాలని, అదే సమయంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులను ఎంబీ రికార్డులలో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో అభివృద్ధి పనులు పూర్తయినట్లు ఎంపీడీవోలు సర్టిఫికెట్ జారీ చేసిన తర్వాత పెండింగ్ బిల్లులు చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.



## పిల్లలందరూ ఆరోగ్యం, విద్యపై
# శ్రద్ధ వహించాలి



- ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి
- జిల్లా కలెక్టర్: జితేష్ వి.పాటిల్

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ అక్షరం న్యూస్:** జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఇంఛార్జీ డిఎం.అండ్ హెచ్.ఓ డాక్టర్. ఎల్. భాస్కర్ నాయక్ అధ్యక్షతన గురువారం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ పాల్వంచ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జితేష్ వి .పాటిల్ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను వేసారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ పాటిల్ మాట్లాడుతూ పిల్లలందరూ ఆరోగ్యం మరియు విద్య మీద శ్రద్ధ వహించాలని ,ప్రతి ఒక్కరూ శుభ్రత ,పరిశుభ్రతను పాటించాలని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. జడ్పి చైర్మన్ కె. చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ చదువుకొని మిగతా2 లో..



# భావ స్వేచ్ఛకు భంగం కలగదు..

- జర్నలిజానికి ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుంది
- అందరికీ ఇళ్లు, విద్య, వైద్యం అందించడమే లక్ష్యం..
- నూతనంగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు
- టియూడబ్ల్యూజె రాష్ట్ర మహాసభల ముగింపు సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

భావస్వేచ్ఛకు తమ ప్రభుత్వంలో భంగం కలగదని నిర్మాణాత్మకమైన విమర్శ అవసరమని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం టియూడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర మహాసభల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర నూతన అధ్యక్షులు విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మీడియా భద్రత కోసం ఒక చట్టాన్ని తీసుకరావాలనే మీడియా అకాడమి ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి సూచనతో తాను ఏకీభవిస్తున్నానని, ఆ చట్టాన్ని తెచ్చేందకు కృషి చేస్తామని అన్నారు. పేదలందరికీ ఇల్లు, విద్య, వైద్యం ఉచితంగా అందించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని విక్రమార్క పేర్కొన్నారు. జర్నలిస్టుల ఇళ్లస్థలాల కేటాయింపు త్వరలోనే జరుగుతుందని హామీ ఇచ్చారు. జర్నలిజంలో యాజమాన్యాల ఆలోచనలు ఎలా ఉన్నా, జర్నలిస్టు ఉన్నత ఆలోచనలతో సమాజానికి మేలు చేసే వార్తలు రాయాలని అన్నారు . జర్నలిజానికి ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని, ఈ విషయంలో జర్నలిస్టులు నిర్మాణాత్మక పాత్ర పోషించాలని కోరారు.

2లో..

● ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్)

# ముంపు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలి

## జిల్లా కలెక్టర్ దివాకర

**ములుగు/నూగూరు వెంకటాపురం/ అక్షరం న్యూస్:** గోదావరి ముంపుకు గురయ్యే గ్రామాల్లో వరద తాకిడి ఏ మేరకు ఉంటుందో అంచనా వేసుకుని ప్రజలను అప్రమత్తం చేస్తూ విపత్తును ఎదుర్కో నడానికి సిద్ధంగా ఉండాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అధికారులను ఆదేశించారు. గురువారం మండల పర్యటన కు విచ్చేసిన కలెక్టర్ అధికారులతో కలిసి వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. గోదావరి మిగతా2 లో..



# 100 క్వింటాల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

## జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్

**పెద్దపల్లి ప్రతినిధి, అక్షరం న్యూస్:** పౌర సరఫరాల శాఖ టాస్క్ ఫోర్స్ బృందం నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో 100 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం నిల్వలు పట్టుకోవడం జరిగిందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు. గురువారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ ధర్మారం మండలంలోని నరసింహులపల్లి గ్రామం ఎల్లమ్మ దేవాలయం వద్ద ఉన్న ఓపెన్ ఏరియా నందు ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిగతా2 లో..



# నిర్దేశిత గడువులోగా పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన మేర అదనపు బృందాలు ఏర్పాటు**
**- పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 20 అక్షరం న్యూస్:** నిర్దేశిత గడువులోగా పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెండింగ్ ధరణి దరఖాస్తులపై అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సమీక్షించారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారం అంశంపై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి మండలంలో పెండింగ్ ఉన్న సమస్యలు, వాటికి గల కారణాలు, పరిష్కరించేందుకు సిద్ధం చేసుకున్న ప్రణాళిక వివరాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,నిర్దేశిత గడువులోగా పెండింగ్ ధరణి దరఖాస్తులను తప్పనిసరిగా పరిష్కరించాలని, అదే సమయంలో ఎక్కడ పొరపాటు కాకుండా జాగ్రత్త వహించాలని, మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులకు అనుగుణంగా బృందాలను ఏర్పాటు చేసుకొని ప్రణాళిక ప్రకారం దరఖాస్తులు పరిష్కరించాలని కలెక్టర్ తహసిల్దార్లను ఆదేశించారు. కొన్ని మండలాలలో అధికంగా ధరణి దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర సిబ్బందిని నియమించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పెండింగ్ తక్కువగా ఉన్న మండలాలు వారి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న తహసిల్దార్ కార్యాలయాల్లో పెండింగ్ ధరణి దరఖాస్తుల గడువులోగా పరిష్కరించేందుకు అవసరమైన వివిధ సిబ్బందిని తాత్కాలిక ప్రాతిపదికన నియమించుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూములకు ధరణిలో పూర్తిస్థాయి సంరక్షణ కలిగించేలా ప్రొహిబిటెడ్ జాబితాలో నమోదు చేయాలని అన్నారు. మండలాలలో ఇకనుంచి ఎక్కడ అక్రమ ఇసుక రవాణా జరగడానికి వీలులేదని, దీనిని అరికట్టేందుకు తహసీల్దారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. నకిలీ విత్తనాలు విక్రయాలపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి. గంగయ్య, వి హనుమా నాయక్, తహసిల్దార్లు డిప్యూటీ తాసిల్దారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న పాఠశాల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాలల్లో నిర్మించిన టాయిలెట్లలో నీటి సరఫరా, త్రాగునీటి సరఫరా పైప్ పనులను పరిశీలించాలని, ఎక్కడైనా అదనపు పనులు చేయాల్సిన అవసరం ఉంటే ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అభివృద్ధి పనులను త్వరితగతిన వారం రోజుల లోపు పూర్తి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులకు అవసరం ఉన్న చోట అదనపు నిధులను సైతం కేటాయిస్తామని, పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన పనులను పూర్తి చేసిన తర్వాత సదరు పాఠశాలలో ఇంకా ఏమైనా పనులు అదనంగా చేయాల్సిన అవసరం ఉంటే వెంటనే ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండవ జత ఏక రూప దుస్తుల బట్టలను మండలాల వారీగా అందించామని, జూన్ నెలాఖరు నాటికి రెండవ జత ఏక రూప దుస్తుల కుట్టు పనుల పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. శుక్రవారం నుంచి మండలాలో కటింగ్ కేంద్రాలలో బట్టల కట్టింగ్ ప్రారంభించి 3 రోజులలో పూర్తి చేయాలని,జిల్లాలోని ఎంపిడిఓ, మున్సిపల్ కమిషనర్ లు ఏకరూప దుస్తుల పూర్తిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఏకరూప దుస్తులు కుట్టు పనులను సకాలంలో పూర్తి చేసేందుకు అవసరమైన మేర అదనపు టైలర్లను గుర్తించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రెండవ జత ఏక రూప దుస్తులు జూలై ప్రారంభంలో సరఫరా చేయాలని, ఆ దిశగా పనులు వేగవంతంగా పూర్తి కావాలని అన్నారు. జిల్లాలో మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరా సర్వే పనులు వేగవంతం చేయాలని, అవసరమైన మేర అదనపు లాగ్ ఇన్ లను తీసుకుని సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి జనావాసంలో ఉన్న ఇంటికి త్రాగునీటి సరఫరా వివరాలను సంపూర్ణంగా తెలియజేసెలా సర్వే నిర్వహించాలని, నిర్దేశిత గడువులోగా సర్వే పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపిడిఓలను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్, ఈఈ పంచాయతీ రాజ్ గిరీష్ బాబు, జడ్పీ సీఈవో నరేందర్, మున్సిపల్ కమీషనర్ లు, మండల విద్యాశాఖ అధికారులు, సంబంధిత ఇంజనీర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలందరూ ఆరోగ్యం, విద్యపై శ్రద్ధ వహించాలి



(మొదటి పేజీ తరువాయి)

దేశం కొరకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వి. విజేత ,పి.దుర్గా, జె.దుర్గ ,ఎన్.క్రాంతి బి. నాగేశ్వరరావు , మరియు వైద్య ఆరోగ్య శాఖ ఇంచార్జి డిఎం.అండ్ హెచ్.ఓ డాక్టర్. ఎల్.భాస్కర్ మరియు డిప్యూటీ డి.ఎం. అండ్ .హెచ్ ఓ డాక్టర్ సుకృత ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ మధువరన్ , డాక్టర్ బాలాజీ , సి.హెచ్.ఓ. నాగభూషణం డిప్యూటీ డెమో, ఎం.డి .ఫయాజ్ మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ అన్నపురెడ్డి పల్లి మండలం ఎర్రగుంట గ్రామపంచాయతీ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. అక్కడ జరుగుతున్న పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం జాతీయ నులి పురుగు నిర్మూలన దినోత్సవం సందర్భంగా అక్కడి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టర్ వెంట మండల అభివృద్ధి అధికారి మహాలక్ష్మి, మండల వైద్యాధికారి సత్యనారాయణ, , ప్రియాంక ఇంజనీర్లు ,పాఠశాల ఉపాధ్యాయులు ఉండేటి ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భావ స్వేచ్ఛకు భంగం కలగదు...




(మొదటి పేజీ తరువాయి)

రుణమాఫీ విషయంలో అనుమానాలు, అపోహలు వద్దని, తప్పకుండా నూరుశాతం చేసి తీరతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభిమతానికి అనుగుణంగా పని చేస్తుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని అన్నారు. తెలంగాణ వస్తే ప్రజలకు మేలు జరుగుతుందని, ఉద్యోగాలు తదితర సౌకర్యాలన్నీ వస్తాయని అందరూ భావించారని, అది జరగలేదని, అదే సందర్భంలో మీడియాతో సహ ప్రజాస్వామ్యంలో ప్రజల భావ స్వేచ్ఛ విధ్వంసం అయిందని అన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ప్రగతి శీల భావాలు కలిగిన ఖమ్మంలో మహాసభలు జరగడం అభినందనీయమన్నారు. ఈ సభలో మీడియా అకాడమి ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. ఈ సభలో వైరా ఎంఎల్ఏ మాళోత్ రాందాస్ నాయక్, మాజీ ఎంఎల్సి పోట్ల నాగేశ్వరరావు, ప్రభుత్వ గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# 100 క్వింటాల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ,లి ఎల్లమ్మ దేవాలయం వద్ద ఉన్న ఓపెన్ ఏరియాలో దాదాపు 100 క్వింటాళ్ల రేషన్ బియ్యం డంప్ ను గుర్తించామని, ఈ బియ్యాన్ని ఎవరు క్లెయిమ్ చేయడం లేదని, పంచనామా నిర్వహించి జిల్లా కలెక్టర్ తదుపరి ఆదేశాల వరకు ఎం.ఎల్.ఎస్ పాయింట్ వద్ద ఈ బియ్యాన్ని భద్రపరచడం జరుగుతుందని అన్నారు. ఈ తనిఖీలలో సంబంధిత అధికారులు, తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.

# ముంపు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



ముంపుకు గురయ్యే వాగులు కంకల వాగు,బల్లకట్టు వాగు, మరియు పాలెం వాగు పరిసరాలను పరిశీ లించారు.వరదలు వచ్చే సూచనలు తెలవడంతో వరద తాకిడికి గురయ్యే గ్రామాల ప్రజ లను పునరావస కేంద్రాలకు తరలించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.వరద తాకిడికి ముంపు గ్రామాల ప్రజలకు పశు నష్టం,ఆస్తి నష్టం జరగ కుండా చూడాలని అన్నారు.మండలం లోని పంచా యతీ పాలనాధికారులు కార్యదర్శులు ఇతర శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ముంపు ముంపు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు.వి ఆర్ కె పురం ఆర్ డబ్ల్యూ ఎస్,నీటి సరఫరా అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.మంచినీటి సరఫరా పైపులైన్ల మరమ్మత్తు లీకేజీలను ఎప్పటికప్పుడు సరిచేస్తూ పరిశుభ్రమైన నీటిని ప్రజలకు అందిం చాలని అధికారులకు సూచించారు.కలెక్టర్ పర్యటనలో,తహశీల్దార్ ప్రసాద్,ఎంపీడీవో రాజేంద్రప్రసాద్,పంచాయతీ అధికారి హనుమం తరావు,ఇతరుల శాఖల అధికారులు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 20(అక్షరం న్యూస్):** హుస్నాబాద్ పట్టణంలో ఈనెల 24న నిర్వహించే మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బినవేని రాకేష్ సూచించారు. గురువారం మండలంలోని ముల్కనూర్ లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నారగోని నరేందర్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళాలో 60 ప్రైవేట్ కంపెనీలు పాల్గొంటున్నాయని, 5 వేల ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఇంటర్వ్యూలు జరుగుతాయని స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతీ, యువకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు సనత్ రెడ్డి, అసెంబ్లీ ఉపాధ్యక్షులు గడ్డం శివ, అసెంబ్లీ కార్యదర్శి ఆదరి రాజేందర్, గ్రామ యూత్ అధ్యక్షులు గుడికందుల రాజు, మర్రి దేవరాజ్, రంగు మణిదీప్, సందీప్, అరుకాల సాగర్, మహేందర్, అజయ్, రాజ్ కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెస్ట్ జోన్ డిసిపిని మర్యాదపూర్వక కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



**జనగామ జిల్లా/రఘునాథ పల్లి/( అక్షరం న్యూస్) జూన్ 20 :** ఇటీవల జరిగిన ఐపిఎస్ బదిలీలో భాగంగా కరీంనగర్ జిల్లా ఇంటెలిజెన్సీ ఎస్పీగా పనిచేస్తున్న రాజమహేంద్ర నాయక్ ఇటీవల జనగామ నూతన డిసిపి గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మాజీ జెడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మారుజోడు రాంబాబు ఆధ్వర్యంలో గురువారం నూతన డిసిపిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు, అదేవిధంగా రఘునాథపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల మహేష్ వేస్ట్ జోన్ డిసిపికి పుష్పగుచ్ఛాన్ని అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు పోకల శివకుమార్, మండల రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గొరిగే రవి, నామల బుచ్చయ్య, లోనే శ్రవణ్, మినుముల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు విరాళం



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 20(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గాంధీనగర్ గ్రామంలో ఈనెల 23న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవ కార్యక్రమం చేపట్టనున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు కర్ణకంటి మంజులారెడ్డి రూ .20 వేలు విరాళాన్ని గురువారం కమిటీ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గజ్జల సురేష్, ఆదరి రవీందర్, గుడికందుల రాజు, పొన్నాల అశోక్, రవీందర్ రెడ్డి, అంబేద్కర్ సంఘం నాయకులు తాళ్లపల్లి ఐలయ్య, తూముల సదానందం, తూముల శ్రీకాంత్, తాళ్లపల్లి రాజయ్య ఉన్నారు.

# పిల్లలకు నులిపురుగుల మాత్రలు ఇవ్వాలి





**- కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 20/ అక్షరం న్యూస్ :** 1- 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు తప్పకుండా వారి ఆరోగ్య కరమైన, ప్రకాశవంతమైన భవిష్యత్తు కోసం ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మైలార్ దేవ్ పల్లి జెడ్పీహెచ్ ఎస్ స్కూల్ లో హెల్త్ డిపార్మెంట్, జీహెచ్ ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమంలో రాజేంద్ర నగర్ నియోజక వర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి, డివిజన్ కార్పొరేటర్ శ్రీ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 1-19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అల్బెండ జోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా పిల్లలకు నులిపురుగుల మాత్రలు వేయించడం ద్వారా రక్త హీనత తగ్గి పోషణ, మెరుగుపడుతుందన్నారు. పిల్లలకు మెరుగైన మానసిక అభివృద్ధి, మెరుగైన శారీరక అభివృద్ధి, మెరుగైన అభ్యాసం మరియు చురుకుదనం మెరుగైన పాఠశాల హాజరు అనేక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. పిల్లలకి గోర్లు శుభ్రంగా, చిన్నవిగా ఉంచుకోవాలన్నారు. ఎల్లపుడూ పరిశు భ్రమైన నీటిని త్రాగాలన్నారు. తినే పదార్థాల పై మూతలు పెట్టాలన్నారు. పండ్లు, కూరగాయలు శు భ్రమైన నీటితో కడగాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ సిరాజుద్దీన్, కేశవ్, స్రవంతి, మమత గ్లోరీ, రేఖ, డీఈఓ శైలేందర్, ప్రిన్సిపాల్ చంద్ర శేఖర్, శ్రీలత, నర్షాద్, సమేష్, టి. చిన్న, శశిధర్, పాండు యాదవ్, మధు, శంకర్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో సమస్యలు పరిష్కరించాలి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 20/ అక్షరం న్యూస్ :** మైలార్‌దేవ్‌పల్లి బాబుల్ రెడ్డినగర్ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో రోడ్డు విద్యుత్తు దీపాలు, లేక ప్రజలు భక్తులు, కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దేవాలయ కమిటీ సభ్యులు డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిని కోరారు. ఈ మేరకు కార్పొరేటర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ దేవాలయానికి వచ్చే భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని వెంటనే అధికారులకు ఫోన్ చేసి దేవాలయం వద్ద రోడ్డు మంజూరు కోసం వెంటనే ఐదు లక్షలు మంజూరు చేయించారు. 15 రోజులల్లో రోడ్డు పనులను పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీ వాసులందరు కార్పొరేటర్ కు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వెంకటరమణ, రమేష్ రెడ్డి, సెంట్రింగ్ శంకర్, మల్లేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల తలరాత మార్చబోతున్న అంబేద్కర్ అభయహస్తం

**- అంబేద్కర్ అభయ హస్తం ద్వారా దళితులకు రూ. 12 లక్షలు**

**- మొదటి విడతగా దళిత జర్నలిస్టులకు అందజేయాలి దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు రత్న కుమార్**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూన్.20/ అక్షరం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో దళిత జర్నలిస్టు ఫోరం సభ్యులందరికీ మొదటి విడతగా అంబేద్కర్ అభయహస్తం ద్వారా రూ.12 లక్షలు అందజేయాలని కోరుతూ పత్రిక ప్రకటన ద్వారా దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కాషాపోగు జాన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు అక్కారపు రత్నకుమార్ గురువారం పత్రిక ప్రకటన విడుదల చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులందరికీ అంబేద్కర్ అభయహస్తం ద్వారా రూ.12 లక్షలు అందజేస్తామని ఆనాడు ఎన్నికలలో వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేరుస్తూ ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం అన్న మాట ప్రకారమే దళిత బంధు స్థానంలో అంబేద్కర్ అభయ హస్తం ద్వారా 12 లక్షల రూపాయలు దళితులకు అందజేయబోతున్నారన్న సమాచారంతో పత్రికా ప్రకటన విడుదల చేయడం జరిగిందని, దళిత జర్నలిస్టులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు ఇస్తామని మోసం చేసిందని, ఆనాడు దళితులు దళిత జర్నలిస్టులు మోసపోయారని, నేడు ఆ పరిస్థితి ఉండదని ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకునే వ్యక్తి అని ఆయన ఒక శక్తి అని, అన్నమాట ప్రకారంగా అంబేద్కర్ అభయహస్తం ద్వారా రూ.12 లక్షలు దళితులందరికీ అందించ బోతున్న సందర్భంగా ముందు మొదటి విడతగా దళిత జర్నలిస్టుల అందరికీ అందే విధంగా చూడాలని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై పూర్తి విశ్వాసం దళిత జర్నలిస్టులకు ఉన్నదని, కాంగ్రెస్ గెలుపులో దళిత జర్నలిస్టులు కూడా పాత్ర పోషించారని, దళితబంధు స్థానంలో అంబేద్కర్ అభయహస్తం అమలు చేయాలని రేవంత్ సర్కార్ యోచిస్తోంది. ఈ పథకం ద్వారా ఒక్కొక్కరికి రూ.12 లక్షలు ఇవ్వనుందని, గత ప్రభుత్వంలో అనర్హులకు, బీఆర్ఎస్ వాళ్లకు దళితబంధు ఇచ్చారనే ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. 10 లక్షల్లో ఎమ్మెల్యేలే సగం తీసుకున్నారనే విమర్శలు కూడా ఉన్నాయని, ఈసారి పకడ్బంధీగా పథకం అమలుకు ప్రణాళికలు రూపొందిస్తోందని, సీఎం రేవంత్ ప్రభుత్వం వయసు, ఆదాయం, ఆస్తి పరిగణలోకి తీసుకుని లబ్ధిదారుడి ఎంపిక చేయనుందని, మొదటి విడతగా జర్నలిస్టుల కు అందజేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మహాసభల్లో 10 తీర్మానాలు ఆమోదం..







- మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి...
- ఉర్దూ పత్రికలను ప్రోత్సహించాలి..
- చిన్న పత్రికలను ఆదుకోవాలి..
- జర్నలిస్టుల అవార్డులను పునరుద్ధరించాలి..

**ఖమ్మం /తల్లాడ జూన్ 20 (అక్షరంన్యూస్):** టియూడబ్ల్యూజె రాష్ట్ర మహాసభల్లో పది తీర్మానాలను ప్రవేశపెట్టగా ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు. మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలనే తీర్మానాన్ని టియూడబ్ల్యూజె రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజిత ప్రవేశపెట్టారు. జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం తేవాలనే తీర్మానాన్ని యూనియన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కె.రంగాచారి ప్రవేశపెట్టారు. వర్కింగ్ జర్నలిస్ట్స్, యాక్ట్‌ను, వేజ్ బోర్డును పునరుద్ధరించాలనే తీర్మానాన్ని యూనియన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సంపత్ ప్రవేశపెట్టారు. వృత్తికమిటీలను పునరుద్ధరించాలనే తీర్మానాన్ని యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ప్రవేశపెట్టారు. జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు ఇవ్వాలనే తీర్మానాన్ని వరంగల్‌కు చెందిన రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు వి.రమణ ప్రవేశపెట్టారు. గ్రామీణ విలేకరులకు వేతనాలు చెల్లించాలనే తీర్మానాన్ని గోదావరి ఖనికి చెందిన యూనియన్ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు వంశీ ప్రవేశపెట్టారు. ఉర్దూ పత్రికలను ప్రోత్సహించాలనే తీర్మానాన్ని యూనియన్ మెదక్ జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాళ్ చారి ప్రవేశపెట్టారు. చిన్న పత్రికలను ఆదుకోవాలనే తీర్మానాన్ని వరంగల్‌కు చెందిన స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ విద్యాసాగర్ ప్రవేశపెట్టారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలనే తీర్మానాన్ని వరంగల్ జిల్లా అధ్యక్షులు జి.మధు గౌడ్ ప్రవేశ పెట్టారు. జర్నలిస్టుల అవార్డులను పునరుద్ధరించాలనే తీర్మానాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేంద్ర కుమార్ ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాలను ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

# నులి పురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలి





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 20/ అక్షరం న్యూస్ :**

1 నుంచి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరూ తప్పకుండా నులిపురుగుల నివారణ మాత్రలను వేసుకోవాలని కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్‌లో ప్రభుత్వ పాఠశాలలో నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు మాత్రలను కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు నులి పురుగుల మందులను అందించి వారి ఎదుగుదలకు సహకరించాలన్నారు. ఈ మేరకు తల్లిదండ్రులు చొరవ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పెద్దపులి కిషన్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ ఫౌండేషన్‌లో భాగస్వామ్యులవుదాం..




**మహబూబాబాద్/పాఖాల కొత్తగూడ /జూన్ 20/అక్షరం న్యూస్:** ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్ నేషనల్ ఫౌండేషన్ హైదరాబాద్ సారథ్యంలో నవభారత నిర్మాతలు కావాల్సిన విద్యార్థులు, యువకులు స్కిల్స్ డెవలప్ మెంట్ ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని ఫౌండేషన్ లో భాగస్వామ్యులవుదామని స్కిల్స్ డెవలప్ మెంట్ ట్రైనర్ రమేశ్ కాంత్ పిలుపునిచ్చారు. గురువారం ఈ సంధర్భంగా విలేఖరులతో మాట్లాడుతూదనవభారత నిర్మాణానికి రాళ్లు ఎత్తే కూలీలం మేము అనే నినాదంతో ముందుకు సాగుతున్నటువంటి ఇంపాక్ట్ ఫౌండేషన్ లో మేము భాగస్వామ్యులైనందుకు గర్వంగా చెప్పుకుంటున్నాము. హైదరాబాద్ ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫౌండర్ మాస్టర్ మోటివేటర్ డాక్టర్ గంప నాగేశ్వరరావు మరియు స్ఫూర్తి ఫౌండర్ శ్యామ్ రాథోడ్ ఆధ్వర్యంలో జరిగినటువంటి స్ఫూర్తి ట్రైన్ ది ట్రైనర్ వర్క్ షాప్ 155 హైదరాబాద్ ఉచిత శిక్షణ తరగతులలో బెస్ట్ ఫర్ఫార్మర్ అవార్డును కొత్తగూడ మండలం ఓటాయి గ్రామానికి చెందిన సుమిత్ర రమేష్ మరియు బి ఎస్ రమేష్ కాంత్ పొందడం జరిగిందని తెలిపారు. అదే స్ఫూర్తితో ఈ ప్రాంతంలోనే విద్యార్థులకు, యువకులకు స్కిల్స్ డెవలప్మెంట్, పర్సనాలిటీ డెవలప్మెంట్, కెరీర్ గైడెన్స్ అండ్ మోటివేషనల్ క్లాసులను ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. పిల్లలలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, గోల్స్ అచీవ్మెంట్స్, పరీక్షలలో మంచి మార్కులను ఏ విధంగా సాధించాలి వాళ్ళ యొక్క జీవితానికి దిశా నిర్దేశలను నిర్ధారించే విధంగా ఉచిత క్లాసులను వారికి ఇవ్వబడుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు ,కాలేజీలలో శిక్షణ తరగతుల పొందాలని ఆసక్తి కలిగిన వారు 9704907437.9676568909.నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## భాదిత కుటుంబాలకు కడియం పరామర్శ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జూన్ 20:** మండలంలో మృతి చెందిన పలువురి భాదిత కుటుంబాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం పరామర్శించి ఓదార్చారు. మండలంలోని భాంజీపేట గ్రామంలో మృతి చెందిన కాంగ్రెస్ నాయకుడు గొరిగె బిక్షపతి పార్థీవదేహానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూలమాల వేసి నివాళు లర్పించారు. అలాగే ఇటీవల గ్రామంలో మృతి చెందిన చెరుకు గౌరయ్య, కన్న సుధాకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిచి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రఘునాథపల్లిలో మృతి చెందిన పేర్నె జ్యోతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మారజోడు రాంబాబు, కోళ్ల రవిగౌడ్, గాదె మహేందర్ రెడ్డి, మల్కపురం లక్ష్మయ్య, కడారి రవి, కొలిపాక మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



**నాగర్ కర్నూల్ జిల్లా/ తెల్కపల్లి/ జూన్ 20( అక్షరం న్యూస్):** జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం లో బాగంగా గురువారం మండల వ్యాప్తంగా 1 సంవత్సరం వయస్సు నుండి 19 సంవత్సరాల వయసు లోపు వారికి ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు బొప్పెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆలేరు .బొప్పెల్లి. పాఠశాలలో లో ఎంపిటిసి జింకలు ఈశ్వరయ్య పంచాయతీ కార్యదర్శి చరణ్.వైద్య అధికారి డాక్టర్ నర్మదా .సూపర్ వైజర్ సరళ . ఏ ఎన్ ఎం నిరంజనమ్మ. లు కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమాలో ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరహరి సత్యం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలయ్య మణికంఠ కవిత .రవి .బొప్పెల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు సునీల్ తెలుగు ఉపాధ్యాయుడు శ్రీనివాస్ హిందీ ఉపాధ్యాయుడు శ్రీనివాస్.ఆశా కార్యకర్తలు సునిత సంతోషీ.మంజుల .తదితరులు పాల్గొన్నారు .

## బీజేఎంసీలో నూలి పురుగుల దినోత్సవం



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 20/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూలి పురుగుల నిర్మూళనకు చొరవ చూపడం జరుగుతుందని కార్పోరేషన్ మేయర్ లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. గరువారం కాళీ మందిర్ ప్రభుత్వ స్కూల్లో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నూలిపురుగుల నివారణ మాత్రలను మేయర్ లతా ప్రేమ్‌గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ నులి పురుగు నివారణ మాత్రలు వేసి పురుగులను పూర్తిగా నిర్మూలించడానికి ఆల్బెండజోల్ మాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఆరు నెలలకు ఒకసారి పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం వల్ల కడుపులో పెరిగే నట్టలను పూర్తిగా నివారించే అవకాశం ఉంటుందన్నారు, ఈ మాత్రాల వల్ల పిల్లల్లో వచ్చే రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత బరువు తగ్గడం, కడుపునొప్పి ఇలాంటి వాటిని నివారించవచ్చని ప్రతి చిన్నారులు మందులు అందజేసేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, టీంకు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.